సోమవారం, తెలంగాణ
22 డిసెంబర్ 2025

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# మరో చోటు చూపించి ఊరంతా కూల్చుకోండి






**కూల్చివేతలతో చిరువ్యాపారాలు రోడ్డున**

**బిజెపి రామగుండం నేత కొండపర్తి సంజీవ్**

**శిథిలాల మధ్యే కుటుంబంతో**

**చిరు వ్యాపారి నిరసన**

**గోదావరిఖని,డిసెంబరు21(నినాదం):** తామందరికీ ఓ చోటు చూపించి ఊరంతా కూల్చుకోండని బీజేపీ రామగుండం అసెంబ్లీ కో కన్వీనర్ కొండపర్తి సంజీవ్ అన్నారు. గోదావరిఖని చౌరస్తాలో రెండురోజుల క్రితం సిరిసెట్టి మల్లేష్ అనే వ్యక్తి దుకాణాన్ని కూల్చివేసిన విషయంలో బాధితుల పక్షాన ఆదివారం ఆయన నిరసన చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మీడియాతో మాట్లాడారు. గోదావరిఖనిలో అధికారుల నిర్లక్ష్య, దౌర్జన్య కూల్చివేతలతో చిరు వ్యాపారులు ఒక్కసారిగా రోడ్డున పడ్డారని సంజీవ్ తీవ్రంగా విమర్శించారు.అన్ని రకాల అనుమతులతో ఇటీవలే నిర్మించుకున్న వ్యాపార స్థలాలను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా నేలమట్టం చేయడం పాలకుల దుర్మార్గానికి నిదర్శనమన్నారు. ఈ దౌర్జన్యానికి నిరసనగా చిరు వ్యాపారి మల్లేశం తన కుటుంబంతో కలిసి కూల్చివేసిన శిథిలాల మధ్యనే కూర్చొని న్యాయం కోసం ఆందోళనకు దిగారని తెలిపారు. తమ జీవనాధారాన్ని అధికారులే మట్టిలో కలిపారని, ఒక్కసారిగా ఉపాధి కోల్పోయామని బాధితులు కన్నీటితో వాపోతున్నారని సంజీవ్ చెప్పారు. ముందస్తు నోటీసులు, ప్రత్యామ్నాయాలు లేకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని ఆయన మండిపడ్డారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోదాడ/అనంతగిరి(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా గ్రామంలోని వైయస్సార్ అభిమానులు, కార్యకర్తలు గ్రామంలో కాలనీలోని ప్రధాన కూడలి వద్ద కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.. అనంతరం బాణాసంచా కాల్చి తమ అభిమానం చాటుకున్నారు.రెడ్డి స్వయంకృషితో అతి చిన్న వయసులోనే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నేరుగా ప్రతి గడపకు చేరేలా సుపరిపాలన అందించారని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో గ్రామ యువత పెద్దలు పాల్గొన్నరు.

## ఉపాధిహామీ పేరు మార్పుపై దమ్మపేట కాంగ్రెస్ నేతల నిరసన







**దమ్మపేట, డిసెంబర్ 21(నినాదం):** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించే ఆలోచనను ఖండిస్తూ రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాల మేరకు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ వంటెద్దు పోకడ పోతున్నారని, ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తీయాలనే ఆలోచన హేయమైన చర్యని, ఇలా చేయడం పట్ల ప్రజలు త్వరలో మోడీ తగిన బుద్ధి చెబుతారని, దేశం కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం మోడీ గుర్తుంచుకోవాలన్నారు. గాంధీ పేరును తీయడం కోసం కేంద్రం ప్రభుత్వం అనేక రకాలుగా ప్రయత్నం చేస్తుందని వాపోయారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దమ్మపేట నూతన సర్పంచ్ పగడాల రమాదేవి, టౌన్ అధ్యక్షులు చిన్నంశెట్టి చిట్టిబాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పొదిలి జ్యోతి, ప్రసాద్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చేస్తా

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**దమ్మపేట, డిసెంబర్ 21(నినాదం):** హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అశ్వారావుపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అలాగే త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఇంటికి చేరాలని ఆకాంక్షించారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం తనకు అత్యంత ప్రాధాన్యమని అవసరమైన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండటమే తన బాధ్యతని ఈ సందర్భంగా తెలిపారు.

## నేడే ప్రమాణ స్వీకార మహోత్సవం

**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజునాయక్**



**మల్హర్, డిసెంబర్ 21 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు నాయక్, మల్లారం గ్రామ పంచాయతీ ప్రజలందరికీ నమస్కారం సోమవారం రోజున ఉదయ11గంటలకు నూతన సర్పంచ్ మరియు వార్డు సభ్యుల యొక్క ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగును కావున గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని నూతన గ్రామ పాలక వర్గాన్ని ఆశీర్వదించగలరని మనవి.

## రాజీమార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలి

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నైతిక విలువలు పాటించి రాజీమార్గంలో సాగాలని వివాదాలకు తావులేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో ఆదివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సోదరా భావంతో కలిసి మెలిసి జీవించినప్పుడు వివాదాలు తలెత్తవని, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, మనశ్శాంతిని డబ్బుని సమయాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో కేసుల్లోని ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను కొట్టివేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ , డి.ఎస్.పి సంపత్ రావు , అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి వి. శ్రవణ్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ శ్రీనివాస్, సీఐ నరేష్, ఎస్ఐ లు సాంబమూర్తి, సుధాకర్, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం



**చింతపల్లి. డిసెంబర్ 21(నినాదం):** మండలంలోని మదనాపురం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే దిశగా కృషి చేస్తానని నూతన సర్పంచి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని మదనాపూర్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనంగా విజయం పొందిన జంగటి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ కు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యట్టి లక్ష్మయ్య ఆదివారం ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం గ్రామ సర్పంచి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో 10 సంవత్సరాలుగా పరిపాలన చేసిన టిఆర్ఎస్ సర్పంచులు తమ జేబులు నింపుకోవడం తప్ప గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలోని అనేకమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డులు పెన్షన్లు, ఉచిత కరెంటు ఉచిత బస్ సౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్. సన్న బియ్యం పంపిణీ. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే బాలు నాయక్ తదితర నాయకుల ఆశీర్వాదంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహా యాదవ్ , గుద్దటి నరసింహ, నూతన వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలి



**కొత్తగూడెం, డిసెంబర్21(నినాదం):** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు, ఐటిసి పేపర్ బోర్డ్ టిఎన్టియుసి యూనియన్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ పర్యావరణ ప్రేమికులు లగడపాటి రమేష్ చంద్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులను గెలుచుకున్న స్వర్గీయ భాగం నారాయణ దశదిన కార్యక్రమాల్లో భాగంగా జరిగిన సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భాగం నారాయణ క్రీడా రంగంలో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారని, వ్యవసాయ రంగంలో ఆదర్శ రైతుగా ఎంతోమంది రైతులకు వ్యవసాయ మెలుకువలు నేర్పారని, వ్యవసాయంలో రైతులు ఆర్థికంగా ఎదగాలని పలు సూచనలు ఇచ్చేవారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మన్ కీ బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నుండి ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్ ప్రతి రోజు ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా నేటికి 2000 రోజులు పూర్తయిన సందర్భంగా స్వర్గీయ భాగం నారాయణ దశదినకర్మ కార్యక్రమాలలో భాగంగా వారిని స్మరించుకుంటూ మొక్కలు పంపిణీ చేయడం, మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు ఘనంగా భిక్ష



**కొత్తగూడెం, డిసెంబర్21(నినాదం):** కొత్తగూడెం పట్టణంలో అయ్యప్ప స్వాముల భిక్ష కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఆర్యవైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్ తన స్వగృహంలో అయ్యప్ప స్వాములకు ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేసి భక్తితో సేవ చేశారు. మండల దీక్షలు చేపట్టిన అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై స్వామి శరణం, అయ్యప్ప శరణం నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. సంప్రదాయ పూజా విధానాలతో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప స్వాముల దీక్షలో భాగంగా నిర్వహించిన ఈ భిక్ష కార్యక్రమం భక్తుల మనసులను ఆకట్టుకుంది. భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తూ, అయ్యప్ప స్వాముల సేవలో తాము భాగస్వాములైనందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొదుమూరి సురేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల భిక్ష సేవ చేయడం తమకు అపూర్వమైన అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్, ఆర్యవైశ్య ప్రముఖులు మిట్టపల్లి పాండయ్య, కంభంపాటి దుర్గాప్రసాద్, కొదుమూరి శ్రీనివాస్, రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు వారణాసి సురేష్, కూర ప్రసాద్, గుణిపాటి సుధాకర్, వల్లాల రమణ, దాచేపల్లి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీను, సీమకుర్తి సురేష్, నాయకులు, సభ్యులు, పట్టణంలోని పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ భిక్ష కార్యక్రమం ప్రశాం తతతో పాటు ఆధ్యాత్మిక భావోద్వేగాలను కలిగించింది.



## యువత ఆరోగ్యంపై చైతన్యం పెంచడమే లక్ష్యం

**జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఫిట్ ఇండియా మిషన్ పిలుపు మేరకు సండేస్ ఆన్ బైస్కిల్ కార్యక్రమాల ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించి, ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బైస్కిల్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో యువత, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యకర జీవనశైలి ప్రాధాన్యతపై ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారీ జీవితంలో సైక్లింగ్‌ను అలవాటుగా మార్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ ఫిట్ ఇండియా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ యువతను క్రీడల పట్ల ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా రవి



**మహాముత్తారం, డిసెంబర్ 21(నినాదం):** మహాముత్తారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా మోత్కూరి రవి ఎన్నికయ్యారు ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వెలగొండ రాజేంద్రప్రసాద్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పద్మశాలి సంఘాలను బలోపేతం చేయడంలో రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీ గాదె రమేష్ చేస్తున్న కృషి ఫలితంగా అన్ని మండలాలలో పద్మశాలి సంఘం కమిటీలను నియమించడం జరిగినట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా రాబోయే రాజకీయ పదవులలో పద్మశాలి సంఘం బాధ్యులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సూచించారు.

## పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా పంతకాని సమ్మయ్య



**మహాదేవపూర్ డిసెంబర్ 21, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడుగా పంతకాని సమ్మయ్య ను నియమించినట్లు జిల్లా సంఘ అధ్యక్షుడు వెలగొండ రాజేంద్రప్రసాద్ తెలిపారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో పద్మశాలి సంఘాలను బలోపేతం చేయడంలో రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీ గాదె రమేష్ చేస్తున్న కృషి ఫలితంగా అన్ని మండలాల్లో పద్మశాలి సంఘం కమిటీలను నియమిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాబోయే రాజకీయ పదవులలో పద్మశాలి సంఘం బాధ్యులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ బంగారయ్య అండ



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 21 (నినాదం):** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పొలికేపహాడ్ గ్రామానికి చెందిన వడ్డెమాన్ పెద్ద నాగమ్మ అనారోగ్యతో ఆదివారం మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి రూ.4 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, పెద్దలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
22 డిసెంబర్ 2025

### బీసీ రిజర్వేషన్ల కోసం ర్యాలీ తీస్తే
## కేసు నమోదు చేయడం సిగ్గుచేటు
### కుత్బుల్లాపూర్ వామపక్ష నేతలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా గత నెల18న చేపట్టిన బీసీ బందు పిలుపులో భాగంగా ఆదివారం షాపూర్ నగర్ లో వామపక్షాల ఆధ్వర్యంలో బందును జయప్రదం చేయాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకున్నా, దాడులు విధ్వంసాలు చెయ్యకుండా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తే కేసులు వేయడం సిగ్గుచేటని ప్రభుత్వమేమో బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలియజేసి బీసీ బందును జయప్రదం చేస్తే ఇక్కడ అధికారులు కేసులు వేయడం అమానుష చర్యాని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ బందు సందర్భంగా నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని వామపక్ష నేతలు సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ లు నేడు మేడ్చల్ కోర్టులో హాజరై అనంతరం పత్రికా ప్రకటనలో వివరాలు వెల్లడించారు.

### నూతన సర్పంచ్‌లకు
## శుభాకాంక్షలు
### ప్రజా సమస్యలు పరిష్కరిస్తేనే నాయకులుగా గుర్తింపు
### అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి డిసెంబర్ 21 (నినాదం):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గెలుపొందిన సర్పంచులకు ఉప సర్పంచ్లకు వార్డ్ మెంబర్స్ కు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన జైభీమ్ శుభాకాంక్షలు ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచ్లకు ఉపసర్పంచులకు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గెలుపొందిన సర్పంచులకు తెలంగాణ అంబేత్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పరిచయాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం గెలుపొందిన సర్పంచులు ప్రజాక్షేమంలో ఉంటూ ప్రజల పక్షాన ప్రజలకు సేవ చేస్తూ ప్రజా సమస్యలు వీధిలైట్లు డ్రైనేజీ సిసి రోడ్లు నీటి సరఫరా తో పాటు వివిధ సమస్యల పట్ల ప్రజలతో మమేకమై ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తూ గ్రామంలో గెలుపొందిన సర్పంచులు ప్రజలందరికీ సమానంగా చూసుకుని బాధ్యతగా ఉంటారని కోరుకుంటూ రాబోయే రోజులలో ఇంకా అత్యున్నత పదవులు పొందాలని కోరుకుంటున్నాను గ్రామాలలో గంజాయి మత్తుకు అలవాటు కాకుండా విద్యార్థులకు యువతకు ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ క్రీడలకు అలవాటు చేయాలని అంతే కాకుండా గ్రామాలలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తూ మేజర్ గ్రామపంచాయతీలలో తప్పకుండా విద్యార్థులను నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయాలు ఏర్పాటు చేసే దిశలో సర్పంచులు ఉండాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గెలుపొందిన సర్పంచ్లకు మల్లొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రమాణ స్వీకారం రేపు చేస్తున్న గ్రామపంచాయతీ సర్పంచులకు ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్స్ కు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేకమైన జై భీమ్ ధన్యవాదాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తెలిపారు.

### ఘనంగా విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 21(నినాదం) :** విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంకు ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంచే రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం తాహెర్ మాట్లాడుతూ సంఘాలు ఐక్యత తో ఉంటే సంఘం అభివృద్ధి చెందుతుందన్నారు. నాకు తెలిసి నిజామాబాద్ జిల్లాలో ఈ సంఘం మొదటి సంఘమని, రానున్న రోజుల్లో సంఘంకి నా వంతు గా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. నూతనం గా ఎన్నోకబడిన కార్యవర్గ సభ్యులు సంఘం అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. పేరు పేరున సంఘ సభ్యులకు నా ప్రత్యేక ధాన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, మాజీ మేయర్ ఆకుల సుజాత, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మార్ క్యాంపులో మేడిటేషన్ హాల్ ప్రారంభం

**- ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో....**





**మల్హర్, డిసెంబర్ 21(నినాదం):**ఇంటర్నేషనల్ మెడిటేషన్ దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రమైనతాడిచెర్లలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో మేడిటేషన్ హాల్ ఆదివారంఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి కెఎస్ఎన్ మూర్తిప్రారంభించారు. ఈ సందర్భంగా మెడిటేషన్ అలవాటు చేసుకోవడం ద్వారా శారీరకదృఢత్వంతోపాటు మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య జీవన శైలిప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్నెస్ ఫౌండేషన్ వచ్చిన లక్ష్మణ్ మైన్ మేనేజర్ శ్రీనివాస్, సర్వే డిజిఎంసర్వోత్తమ్, హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు,ఏఎమ్మార్ ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21 (నినాదం)** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ వైఎస్ఆర్ విగ్రహానికి రామకృష్ణారెడ్డి (ఆర్ కే), ఏవీ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఆరె శ్యామల రెడ్డి, కారుమూరి వెంకట్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు, జగన్మోహన్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు గొప్ప వరంలా సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు






**మాడుగుల పట్టణ కేంద్రంలో...**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అండ్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**మహేశ్వరం డిసెంబర్ 21 నినాదం :** (నాల్గవ) ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా హాజరైన..అభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.. తొమ్మిది రోజుల పాటు మాడుగుల పట్టణ కేంద్రం,శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ లోలి నిర్విరామంగా కొనసాగనున్న ఉచిత కంటి వైద్య శిబిరం సేవలను ఉద్దేశించి గౌ.సూదిని మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ,నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం అత్యంత అభినందనీయమని, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని,ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్యానికి దూరంగా ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందని, కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నారని,అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తున్నారని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇప్పటికే వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి మండలాలలో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతోమంది నిరుపేదలకు విజయవంతంగా కంటి చూపును అందించారని, మన మాడుగుల మండ లంలో వారు నాల్గవ క్యాంప్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని, ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిని మన ప్రాంతానికి తీసుకొచ్చి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్న సుంకిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ...మొదటి రోజు శిబిరాన్ని దాదాపు 300 మందికి పైగా సందర్శించగా,200 మందివరకు విజయవంతగా కంటి పరీక్షలు నిర్వహించామని,పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారని,నిరుపేదలు, వృద్ధులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని ఈ సందర్భంగా తెలియజేశారు..ఈ కార్యక్రమంలో.. అభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డి గారితో పాటు,ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి గారు,మాడుగుల గ్రామ నూతన సర్పంచ్ ముధేంటి రజిత దేవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, తో పాటు ఐక్యత ఫౌండేషన్ మండల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి, మరియు సభ్యులు నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత స్థానం ఎప్పటికీ మారదు

### గాంధీ పేరు పలకడానికి ఇష్టం లేక కాంగ్రెస్‌పై కుట్ర
### టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్







చేవెళ్ళ డిసెంబర్ 21( నినాదం): జాతిపీత స్థానం ప్రజల గుండెల్లో ఎప్పటికీ మారదు అని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఏఐసిసి పిలుపులో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీత్ నగర్ చౌరస్తాలో, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీజీ పేరును తొలగించినందుకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు, గాంధీ మహాత్ముడు అడుగుపెట్టిన ప్రతి గ్రామంలో ఆయన దర్శనమిస్తారని అన్నారు. గతంలో ప్రతి పల్లెల్లో గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను ప్రతిష్ఠించి ఆరాధించేవారని గుర్తుచేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసి స్వాతంత్రం కోసం పోరాడిన మహానాయకుల్లో గాంధీ కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఉపాధి హామీ పథకం ఆవిర్భావాన్ని వివరిస్తూ, సోనియా గాంధీ అనంతపురం పర్యటనలో ఉపాధి కోసం వలస వెళ్తున్న ప్రజలను చూసి చలించి, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌తో చర్చించి ఈ పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కులం, మతం పేరిట రాజకీయాలు చేయడాన్ని పరిపాటిగా మార్చిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు 24 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సి ఉండగా, కొత్త ఉద్యోగాల మాట దేవుడెరుగు, ఉన్న ఉద్యోగాలు కూడా కోల్పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజాస్వామ్యానికి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. దూరదృష్టిగల నాయకుడిగా జవహర్లాల్ నెహ్రూను కొనియాడుతూ, దేవుడు అందరికీ సమానమని, దేవుళ్ల పేరిట మతాల మధ్య చిచ్చు పెట్టడం తగదని సూచించారు. పదేళ్లకు పైగా పాలన సాగించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చెప్పుకోదగిన విజయాలు ఏమీ చూపలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ వంశీచందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### దేవాలయ పునర్నిర్మాణ పనులు
## వేగవంతంగా పూర్తి కావాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్లో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణంలో భాగంగా శిలా పనుల ప్రారంభోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభింప చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతటి దైవిక బృహత్కర్యాన్ని తమ భుజస్కంధాలపై నడిపిస్తున్న కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ చంద్ర ప్రభు కృపా కటాక్షలతో దేవాలయ నిర్మాణ పనులు నిర్విఘ్నంగా పూర్తికావాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, కాలనీ అధ్యక్షులు యేసు, కాలనీ సభ్యులు సోమ నర్సయ్య, ఉమేష్ సింగ్, హరీష్, సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, మల్లేష్ గౌడ్, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, నదీమ్ రాయ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి , కాలే నాగేష్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నాయకులు కాలే గణేష్, ఆటో బలరాం, నల్ల ప్రసాద్, కుంట వేణు, బాలమల్లేష్, నారాయణ, వెంకటేష్ గౌడ్, గుబ్బల లక్ష్మీ నారాయణ, ఏవి.శేషాచారి, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి**
**- ప్రధాన కార్యదర్శిగా ఎస్వి కిషోర్ .. - ట్రెజరర్‌గా సానికొమ్ము చైతన్య**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్21 (నినాదం):** భద్రాచలం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఆదివారం భద్రాచలంలోని స్థానికరెడ్డి భవనంనందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్ అధ్యక్షతన ఎన్నికల నిర్వహణ కమిటీ అబ్రహం, మునికేశవ్‌లు సంయుక్తంగా సమా వేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అందరూ అధ్య క్షులు అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి (జ్యోతి కాన్వెంట్ హై స్కూల్ భద్రాచలం) ,ఎస్వి కిషోర్ (దివ్యహైస్కూల్ భద్రాచలం), ట్రెజరర్‌గా సాని కొమ్ము చైతన్య (ప్రగతి విద్యానికేతన్ సారపాక)లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మా గంటి ప్రసాద్ బాబు (ఎల్ఎఫ్ స్కూల్ భద్రాచలం), ముఖ్య సలహాదారుగా పలివెల రవికుమార్ ( శ్రీకోమల హైస్కూల్ భద్రాచలం) ఉపాధ్యక్షులుగాబి.నాగేశ్వరరావు (బ్రిలియంట్ హై స్కూల్ సారపాక), ఎం శశిధర్ రెడ్డి (ఎమ్మెస్సార్ పబ్లిక్ స్కూల్ సారపాక),ఆర్.గౌరీశంకర్ (శాంతినికేతన్ చర్ల), జాయింట్ సెక్రటరీగా ఆశిక్ లైక్ పాషా(న్యూ సెంచరీ హై స్కూల్ బూర్గంపాడు), జయ మనికంఠ( గౌతమ్ మోడల్ స్కూల్ భద్రాచలం) కార్యవర్గ సభ్యులుగా పి.సురేష్ (సమతస్కూల్ భద్రాచలం), లిఖిత (సరస్వతీ విద్యాలయం తేగడ)లుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్స్ గొడపర్తి రాంబాబు, కోటిరెడ్డి, శ్రీనివాస్,గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాలేరు డిసెంబర్ 21 ( నినాదం):** ఏపీ మాజీ సీఎం,వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం నేలకొండపల్లి మండలకేంద్రం లో ఘనంగా నిర్వహించారు.జగన్ అభిమాన సంఘం జిల్లా నాయకులు తిరువాయిపాటి వెంకటేశ్వర్లు,చిదుముల జాన్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. పట్టణంలో బాణాసంచాలు కాల్చి.స్వీట్లు పంపిణీ చేశారు.అల్పాహారం ను పంపిణీ చేశారు.జై జగన్ నినాదాలు హోరెత్తించారు.కార్యక్రమంలో పసుపులేటి సైదులు. కిషోర్,శ్రీను.ఆజయ్ తదితరులు పాల్గొన్నారు.నాచేపల్లి కి చెందిన వీరాభిమాని కాకామాను మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో హస్పిటల్ లో రోగులకు పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలపంగు బాబురావు ఉన్నారు.మండల ట్రాలీఆటో యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ, రాష్ట్ర దివ్యాంగుల జేఏసీ అధ్యక్షుడు పసుపులేటి వెంకటచలమయ్య ఘనంగా నిర్వహించారు.మంద్రాజుపల్లి లో తొళ్ల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.టపాసులు కాల్చి.కేక్కట్ చేసి.సంబురాలు నిర్వహించారు.తోళ్ల శ్రీను, పల్లెపంగు నాగరాజు, గాంధీ,సాయి,నరేష్, ఉపేందర్,త్రివేణ్,ప్రదీప్, వెంకటేష్,నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాణ స్వీకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి



**- ఎస్సై వడ్లకొండ నరేశ్**
**- ఎస్సై2 రాజన్ కుమార్**

**మల్హర్, డిసెంబర్ 21 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం పరిధిలోని. గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, ఆయా కార్యక్రమాలను ప్రజలు , ఎన్నికైనప్రజాప్రతినిధులు అందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ,ప్రమాణ స్వీకార కార్యక్ర మాలు వేడుకల సందర్భంగా డీజేలు,భారీ శబ్ద వ్యవస్థలు వినియోగించరాదని, అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ర్యాలీలు, రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే చర్యలు చేపట్టరాదని, ఈ సందర్భంగా పోలీస్ నిబంధనలను అతిక్రమించినట్లయితే,సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలు,ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుతంగాప్రమాణ స్వీకారోత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని మలహర్ రావు మండలఎస్సై నరేష్, ఎస్సై 2 రజన్ కుమార్ తెలిపారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు
## ములకనూర్ విద్యార్థి






**భీమదేవరపల్లి డిసెంబర్ 21 (నినాదం):** హనుమకొండ జిల్లా కేంద్రం లోని సెయింట్ పీటర్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో మోడల్ స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో తొమ్మిదవ తరగతి విద్యార్థి బొల్లంపెల్లి తనీష్ చేసిన ప్రాజెక్ట్- వేస్ట్ మానేజ్మెంట్ - స్మార్ట్ డస్ట్ బిన్ లో జిల్లా స్థాయి మొదటి బహుమతి సాధించడమే కాకుండా, రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ముజీబుర్ రెహ్మాన్ తెలిపారు. అలాగే 8వ తరగతి విద్యార్థి అభిరామ్ జిల్లా స్థాయి రెండవ బహుమతిని గెలుచుకున్నారు. వీరిద్దరికీ గైడ్ టీచర్లుగా స్వరూప, సునీత వ్యవహరించారు. ముల్కనూరు మోడల్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

### నేడు పెద్దగొల్లగూడెం పంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం




**దమ్మపేట, డిసెంబర్ 21(నినాదం):** మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామ పంచాయతీలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు నేడు ఉదయం 10:30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మొదటి సమావేశంలో ఎన్నికైన పాలక వర్గ సభ్యులు రాజ్యాంగానికి విధేయతగా నేడు ప్రమాణం చేసి, ప్రమాణ పత్రాల పై సంతకాలు చేసి, అనంతరం అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. నూతన పాలక వర్గం బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో పంచాయతీ ఆఫీస్ కొత్త రంగులు, చిన్నపాటి మార్పులు చేర్పులతో కళకళలాడుతోంది.

### నార్ల కంటి రాజుకు కొలను హనుమంత రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి పి. ఏనార్ల కంటి రాజు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని నార్ల కంటి రాజు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి దశాబ్దాల కాలంగా తన వద్ద పిఏగా పనిచేస్తున్న నార్ల కంటి రాజు సేవలను అభినందిస్తూ శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు నార్ల కంటి రాజు స్నేహితులు మిఠాయిలు తినిపించి నాల కంటి రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### గాంధీ పేరు తొలగించడం దారుణం



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 21(నినాదం):** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీఫొటో, పేరును తొలగించినం దుకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన తెలుపమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా పేదల కోసం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని, కేంద్ర ప్రభుత్వం ఈపథకాన్ని నీరుగారుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వాటాను తగ్గించి రాష్ట్ర ప్రభుత్వాల వాటాను పెంచిందని గుర్తు చేశారు. ఇప్పటికే ఉపాధి హామీ పథకంలో రోజువారి కూలీ పనిని తగ్గించిన ఘనతను బిజెపి మూటగట్టుకుందని ఆరోపిం చారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఇప్పటికీ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయులను బీజేపీ పార్టీ అవమానిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మానాల మోహన్ రెడ్డి, తాహిర్బిన్ హందన్, కేశ వేణులతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.